అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :101 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: గురువారం 13-06-2024 పేజీలు:4 వెల: 2.00

## విచారణకు హాజరైన వారంతా అఫిడవిట్లు ఇవ్వాలి

హైదరాబాద్,ఈ నెల 25వ తేదీలోపు తమ విచారణకు హాజరైన వారందరూ అఫిడవిట్లు ఫైల్ చేయాలని, తప్పుడు అఫిడవిట్లు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ చెప్పారు. మంగళవారం ఆయన జలసౌధలో మీడియాతో చిట్ చాట్ చేశారు. తాజాగా 20 మందితో సమావేశమైనట్టు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన, తెలిసిన అంశాలన్నింటినీ అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని చెప్పామని అన్నారు. రెండురోజుల పాటు ఇంజినీర్లతో సమావేశమైనట్టు తెలిపారు. రేపటి నుంచి ఏం చేయాలనేదానిపై జాబితాను సిద్ధం చేస్తామని అన్నారు. త్వరలో నిర్మాణ సంస్థలనూ విచారణకు పిలుస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో అధికారుల పేర్లు ఉంటే వారికి కూడా నోటీసులు ఇస్తామని ఘోష్ వెల్లడించారు. బ్యారేజీలు సరిగా పనిచేస్తే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని అన్నారు. ఎక్కడో ఏదో తప్పుడు లెక్కల వల్ల ఇలా జరిగినట్టు అనిపిస్తోందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు.. మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం



విజయవాడ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేశారు. చంద్రబాబుతోపాటు పవన్ కళ్యాణ్, మరో 23 మంది నేతలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ, ప్రముఖ నటులు చిరంజీవి, రజినీకాంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ షిండే, ఎల్జేపీ చీఫ్, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, మాజీ గవర్నర్ తమిళిసై, చేతన.కాగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఇది నాలుగోసారి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటికే రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు.. నవ్యాంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావడం ఇది రెండోసారి. 1978లో చంద్రగిరి నుంచి చంద్రబాబు తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980 నుంచి 1983 వరకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1995లో ఉమ్మడి సీఎంగా తొలిసారిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. 1999లో రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు.2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 2014లో నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. 2019 నుంచి 2024 వరకు నవ్యాంధ్రలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. నవ్యాంధ్రకు రెండోసారి సీఎంగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబు మంత్రివర్గంలో తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మందికి చోటు దక్కింది. పవన్‌తోపాటు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, టీజీ, ఎస్.సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు.పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, డోలా బాల వీరాంజనేయస్వామి, గతంలో గొట్టిపాటి రవి, బీసీ జనార్ధన్ రెడ్డి గతంలో పలుమార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు. కానీ మంత్రివర్గంలో ఎప్పుడూ చోటు దక్కించుకోలేదు. కానీ ఇప్పుడు తొలిసారిగా వీరికి ఆ అవకాశం లభించింది. మొత్తంగా 17 మంది మంత్రివర్గంలో కొత్తవాళ్లు చోటు దక్కించుకున్నారు. జనసేనకు మూడు, బీజేపీకి ఒక స్థానం కల్పించారు. మరో ఖాళీగా ఉంచారు. గత కొన్ని రోజుల నుంచి మంత్రివర్గ కూర్పుపై కసరత్తు చేసిన చంద్రబాబు.. సీనియర్లు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ జాబితాను రూపొందించారు.

# కేసీఆర్ కు కరెంట్ షాక్.. ఒప్పందాలపై కమిషన్ తాజా నోటీసు



హైదరాబాద్,పదేళ్లు అప్రతిహతంగా సాగిన కేసీఆర్ ప్రభుత్వంలో తాము సాధించిన విజయాల్లో విద్యుత్ అంశాన్ని తరచూ ప్రస్తావిస్తుంటారు గులాబీ బాస్. ఆ మాటకు వస్తే ప్రతిపక్ష నేతగా కూడా ఆయన రేవంత్ సర్కారు విద్యుత్ అంశంలో ఫెయిల్ అయినట్లుగా ఘాటు విమర్శలు చేయటం తెలిసిందే. ఆయన తన ఇమేజ్ ను పెంచుకోవటానికి విద్యుత్ అంశాన్నితరచూ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు అదే విద్యుత్ అంశం కేసీఆర్ కు దిమ్మ తిరిగే షాకిచ్చేలా మారింది. యాదాద్రి.. భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంతో పాటు.. ఛత్తీస్ గఢ్ లో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై ఈ నెల 15 లోపు సమాధానాలు ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేయటం ఆసక్తికరంగా మారింది.ఈ శనివారం తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు పంపాలంటూ కమిషన్ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న జస్టిస్ ఎల్ ఐరసింహారెడ్డి పేర్కొన్నారు. కమిషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తమ నోటీసులకు సమాచారం ఇచ్చేందుకు ఈ నెలాఖరు వరకు టైం అడిగారని.. కానీ తాము ఈ నెల 15 వరకు టైం ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ విచారణలో వెలుగు చూసిన అంశాల్ని ఆయన వెల్లడించారు.ప్రాథమికంగా యాదాద్రి.. భద్రాద్రి థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణం టెండరు పద్దతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టినట్లుగా వెల్లడించారు. దీంతో పాటు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడినట్లుగా గుర్తించారు. ఆయా అంశాల్లో సమగ్ర విచారణ కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరో పాతిక మంది కీలక అధికారులకు.. ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లుగా పేర్కొన్నారు.ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వగా.. జూన్ చివరి వరకు టైం కోరినట్లుగా పేర్కొన్నారు. అయితే.. తాము ఈ వారాంతం వరకు మాత్రమే గడువు ఇస్తున్నట్లుగా చెప్పారు. తాము అడిగిన సమాచారం కోసం నోటీసులు అందుకున్న వారి విషయంలోకి వెళితే..అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారంతా ఉండటం గమనార్హం.
– మాజా సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు– నాటి ముఖ్య కార్యదర్శులు సురేష్ చందా– అర్విందకుమార్– ఎస్ కే జోషి– అజయ్ మిశ్రా తదితరులు ఉన్నారు.అయితే వారు మాత్రం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము అమలు చేశామే తప్పించి ఇంకేమీ చేయలేదని వారు చెబుతున్నారు. కేసీఆర్ పాలనలో విద్యుత్ పైనిర్ణయాలు ఎలా ఉండేవన్న దానికి నిదర్శనంగా కొన్ని ఉదాహరణల్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉందన్న కారణంగా రెండు వేల మెగావాట్లను దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల వద్ద కొనుగోలు చేసేందుకు వీలుగా ఒక జీవో జారీ చేశారని.. ఆ తర్వాత ఎక్కడి నుంచైనా కరెంట్ కొనుగోలు చేయొచ్చంటూ పాత జీవోలను మార్చి మరో జీవోను ఇచ్చినట్లుగా ఎస్ కే జోషి కమిషన్ కు వివరించినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ లేకుండానే ఒప్పందాలు చేసుకోవటాన్ని ప్రశ్నిస్తున్నారు.కమిషన్ పలువురిని ప్రశ్నించే క్రమంలో ఒక ఆసక్తికర అంశం వెల్లడైంది. ఛత్తీస్ గఢ్ తో కేసీఆర్ సర్కారు ఒప్పందం చేసుకునే నాటికి ఛత్తీస్ గడ్ విద్యుత్కేంద్రం నిర్మాణ దశలోఉందన్న విషయాన్ని గుర్తించారు. నిర్మాణంలో ఉన్న విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవటం విస్మయానికి గురి చేస్తోంది. చివరి మూడేళ్లతర్వాత 2017లో కరెంటు సరఫరా మొదలుపెట్టిన సదరు రాష్ట్రం నాలుగేళ్ల పాటు కొనసాగించి.. ఆ తర్వాత ఆపేసినట్లుగా గుర్తించారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో ఎంత నష్టం వాటిల్లిందన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.చూస్తుంటే తనకు ఇమేజ్ తెచ్చి పెట్టిన విద్యుత్ అంశంలోనే ఆయనకు పూడ్చుకోలేనంత డ్యామేజ్ జరగనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

# కర్నాటకకు టెస్లా కంపెనీ.. కేంద్ర మంత్రి ఏమన్నారంటే?

న్యూఢిల్లీ: కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రిగా హెచ్‌డీ కుమారస్వామి బాధ్యతలు చేపట్టారు. తానేమీ స్వార్థపరుడిని కాదు అని, కేవలం స్వంత రాష్ట్రం కోసం కాకుండా, యావత్ దేశం కోసం పనిచేయనున్నట్లు చెప్పారు. మంగళవారం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆయన్ను ఓ రిపోర్టర్ ప్రశ్న వేశారు. కర్నాటకలో టెస్లా లాంటి కంపెనీలు ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయా అని అడిగారు. దానికి మంత్రి కుమారస్వామి స్పందించారు. అవును, ఆ ఆలోచన ఉందని, ఆ కంపెనీతో చర్చిస్తామని మంత్రి కుమారస్వామి అన్నారు. కర్నాటక వరకు తాను ఆలోచించడం లేదని, తన ఫోకస్ దేశం మొత్తం ఉందని, దాని ప్రకారమే పనిచేస్తామని, నేనేమీ స్వార్థపరుడిని కాదు అని, దేశ వృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని మంత్రి వెల్లడించారు.టెస్లా కంపెనీ ఇండియాలో తన ప్లాంట్‌ను స్టార్ట్ చేస్తుందా లేదా అన్న డౌట్స్ చాన్నాళ్ల నుంచి ఉన్నాయి. గత ఏడాది ప్రధాని మోదీ.. అమెరికాలో టెస్లా కంపెనీకి వెళ్లి అక్కడ మస్క్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఇండియాలో త్వరలోనే టెస్లాను ప్రారంభిస్తామన్న నమ్మకాన్ని కూడా మస్క్ అన్నారు. మార్చి నెలలో భారత



సర్కారు కొత్త ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీని ప్రకటించింది. దానికి ప్రకారం పన్నులను తగ్గించనున్నారు. టెస్లా లాంటి కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు.

# భారీ వర్షాలు.. డిజాస్టర్ రెస్పాన్స్ విభాగం మరింత పటిష్ఠంగా ఉండాలి



హైదరాబాద్,భారీ వర్షాలు, ఇతర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని పౌరులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధి వరకు జీహెచ్‌ఎంసీ డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను విస్తరించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.హైదరాబాద్ నగరంతో పాటు ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఆకస్మిక వర్షాలు, వరదలు వచ్చినా.. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇటీవల ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్‌ఎంసీ ఇంచార్జ్ కమీషనర్ ఆమ్రపాలి, జీహెచ్‌ఎంసీ ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. జీహెచ్ ఎంసీలోని డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్ఠ పరుస్తున్నామని, ఇందుకుగాను విపత్తులను ఎదుర్కోవడానికి అదనపు సిబ్బందిని, తగు యంత్ర పరికరాలను అందచేయనున్నామని వివరించారు.ఇప్పటికే, జీహెచ్‌ఎంసీ పరిధిలో 30 డీఆర్‌ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయని.. వీటికి తోడు మరో 15 బృందాలను అదనంగా ఏర్పాటు చేసి వీటి సేవలను ఓఆర్ఆర్ వరకు విస్తరించనున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలో పెద్ద సంఖ్యలో ఫార్మా కంపెనీలున్నందున, కెమికల్ ఫైర్ ప్రివెన్షన్ కు ప్రత్యేక శిక్షణతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని శాంతి కుమారి సూచించారు.కాగా, హైదరాబాద్ నగరంలో 141 సమస్యాత్మక ప్రాంతంలో మున్సిపల్, పోలీస్, విద్యుత్, జలమండలి తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పౌరులకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలని సీఎస్ పేర్కొన్నారు. హైదరాబాద్తో పాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర నగరాలలో కూడా డీఆర్‌ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఉన్న డీఆర్‌ఎఫ్ బృందాలను పటిష్ట పర్చడం చేయాలని ఆదేశించారు.విపత్తులు వచ్చినప్పుడు ఎన్డీఆర్‌ఎఫ్ విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేశంలోని ప్రధాన మహా నగరాలైన ముంబయి, ఢిల్లీ , చెన్నై, బెంగుళూరులలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందాల పనితీరు పైకూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

# విద్య ద్వారానే ప్రగతి సాధ్యం : హరీశ్ రావు




సిద్ధిపేట : విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారుతుంది. ప్రజా ప్రతినిధిగా మేము, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపినప్పుడే వారికి మంచి జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు(హరీష్ రావు) అన్నారు. నేటి నుంచి పాఠశాలల ప్రారంభం సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేసి మాట్లాడారు.రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లా పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచింది. అభివృద్ధిలో విద్యలో ఏ రంగంలో అయినా సిద్ధిపేట జిల్లా రాష్ట్రంలోగా నిలుస్తూ అగ్రగామిగా నిలుస్తోంది. సిద్దిపేటలోని ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన సౌకర్యాలతో పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని చెప్పారు. అలాగే పాఠశాలలో హాస్టల్‌కి వెంటనే డైనింగ్ రూమ్ చేయిస్తానని హామీ ఇస్తున్నాను.కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా మన ఊరు – మనబడిని కొనసాగించి ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని సూచించింది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వం స్కూళ్లలో ఇచ్చిన మాట ప్రకారం పారిశుధ్య సిబ్బందిని, ఉచిత కరెంటు ఇవ్వడానికి ముఖ్యమంత్రిని కేటాయించారు. వెంటనే 25 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నింపాలన్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నావంతు కృషి నిత్యం అని హామీ ఇచ్చారు.

# 24 నుంచి లోక్‌సభ.. 27 నుంచి రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ,దేశంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మోదీ 3.0 కేబినెట్‌లో 71 మంది ఎంపీలకు మంత్రులకు అవకాశం దక్కింది. వీరంతా తమలను కూడా బాధ్యతగా స్వీకరించారు. ఈ లోక్‌సభ (లోక్‌సభ) కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్ (లోక్‌సభ స్పీకర్)ను ఎన్నుకోవాల్సి ఉంది. దీంతో ఇప్పుడు స్పీకర్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు (పార్లమెంట్ సెషన్) పిలుపునిచ్చింది. జూన్ 24వ తేదీ నుంచి జులై 3 వరకు సమావేశాలు నిర్వహించారు కేంద్ర పార్లమెంటరీ శాఖ మంత్రి (పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి) కిరణ్ రిజుజు (కిరెన్ రిజిజు) బుధవారం ప్రకటించారు.18వ లోక్‌సభ మొదటి సెషన్‌ను జూన్ 24 నుండి జులై 3వ తేదీ వరకు నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణం, స్పీకర్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఇక రాజ్యసభ జూన్27వ తేదీ నుంచి మొదలై జులై 3 వరకు కొనసాగింది. జూన్ 27 ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో రానున్న ఐదేళ్లలో ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వెల్లడించారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత ప్రధాని మోదీ తన మంత్రి మండలిని పార్లమెంట్‌కు పరిచయం చేయగా కిరణ్ రిజుజు తెలిపారు.ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని తెలిపే తీర్మానంపై చర్చకు మోదీ సమాధానం ఇవ్వనున్నారు. ఈ చర్చలో వివిధ అంశాలపై ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్ష పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలకు తెలుస్తోంది.

### స్పీకర్ ఎన్నికపై ఆసక్తి

మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన టీడీపీ, జేడీయూ లోక్‌సభ స్పీకర్ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. సభాపతి పదవి తమకు అధికార బీజేపీ మిత్ర పక్షాలైన టీడీపీ, జేడీయూ పట్టుబడుతున్నాయి. బీజేపీ ఎంపీ పురంధేశ్వరి, టీడీపీ ఎంపీ హరీశ్ మాథుర్ స్పీకర్ రేసులో ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. అయితే,



ఇదే సమయంలో రాజస్థాన్ కోట నుంచి లోక్‌సభకు ఎన్నికైన ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. దీంతో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# భాగస్వామ్య వార్షిక ఎన్జిఓ కార్యాచరణతో మార్పునకు తోడ్పడుతున్న టిఐఏ స్టూడెంట్స్

హైదరాబాద్: టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ (టిఐఏ)కి చెందిన విద్యార్థులు ఇటీవల ప్రఖ్యాత ప్రభుత్వేతర సంస్థ (ఎన్జిఓ) రుబరూ నిర్వహించిన పీర్ లెర్నింగ్ ఎక్స్ఛేంజ్ లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎన్జిఓ కార్యక్రమంలో టిఐఏ విద్యార్థులు స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్) విద్యపై ఆలోచనలను నేర్చుకునేందుకు, పంచుకోవడానికి అనుమతించింది.వారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మొదలైన ప్రస్తుత ట్రెండ్‌లను అన్వేషించారు. ఈసందర్భంగా టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ వ్యవస్థాపకుడు రాజేష్ దాసరి మాట్లాడుతూ. ఎన్జిఓ కార్యకలాపాల్లో పాల్గొనడం వ్యక్తిగత వృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా విదేశీ విద్యావకాశాల కోసం దరఖాస్తులను కూడా మెరుగుపరుస్తుందని ఉద్ఘాటించారు.ప్రొఫైల్ బిల్డింగ్‌ను చాలా మంది విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు తరచుగా విస్మరిస్తుంటారన్నారు. దీనివల్ల చేదు పరిణామాలు అనివార్యంగా ఎదురవుతుంటాయన్నారు. పెరుగుతున్న పోటీ నేపథ్యంలో విదేశాల్లో బీటెక్ చదవడానికి ప్రత్యేకంగా నిలబడటం ఒక ప్రయోజనం మాత్రమే కాదు, కీలకమైన అవసరమన్నారు. ఎన్జిఓ కార్యకలాపాలతో పాటు, విద్యార్థులు తమ రెండు




సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యలో అనేక ఇతర ప్రొఫైల్–బిల్డింగ్ కార్యకలాపాల్లో కూడా నిమగ్నమవ్వాలని చెప్పారు.

# కారుణ్య నియామక వయస్సు 40 ఏళ్లకు పెంపు

హైదరాబాద్,సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. వారసుల గరిష్ఠ వయోపరిమితిని 35 ఏండ్ల నుంచి 40 ఏండ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని 2018 మార్చి 9వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు సింగరేణి వెల్లడించింది.

## కేశినేని రాజకీయ సన్యాసం

విజయవాడ, విజయవాడ మాజీ ఎంపీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ట్విట్టర్ లో ప్రకటించారు. రెండుసార్లు ఎంపీగా అవకాశం ఇచ్చిన విజయవాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. అయితే ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా విజయవాడను అభివృద్ధి చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. మొన్నటి ఎన్నికల్లో వైకాపా తరఫున పోటీచేసి ఓడిపోయిన కేశినేని నాని రాజకీయ సన్యాసం తీసుకున్నారు. అయితే గతంలో విజయవాడ చరిత్రను పరిశీలిస్తే.. ఎంపీ గా ఓడిపోయిన నేతలు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రాజకీయాల నుంచి తప్పుకున్నారు.రాజకీయాలకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా విజయవాడ స్థానం నుంచి పోటీ చేసిన కేశినేని నాని ఓడిపోయారు. టీడీపీ నుంచి బరిలోకి దిగిన సోదరుడు కేశినేని చిన్ని 2 లక్షల 82 వేల 85 ఓట్ల తేడాతో కేశినాని నానిపై ఘన విజయం సాధించారు. టీడీపీ నుంచి రెండు పర్యాయాలు టీడీపీ పార్టీ నుంచి విజయవాడ ఎంపీగా కేశినాని నాని గెలుపొందారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందు అప్పటి అధికార పార్టీ వైసీపీలో చేరారు. సిట్టింగ్ ఎంపీకి వైసీపీ విజయవాడ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమి హవా కొనసాగడంతో కేశినాని నాని ఎన్నికల్లో ఓటమి చెందారు.

## టీచర్ల బదిలీల్లో బొత్స అవినీతి

అమరావతి, ఏపీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఏసీబీకి ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో టీచర్ల బదిలీల్లో బొత్స అక్రమాలకు పాల్పడ్డారని, విచారణ జరపాలని అధికారులను ఆయన కోరారు. టీచర్ల బదిలీ కోసం ఒక్కో టీచర్ వద్ద రూ. 3 లక్షల నుంచి రూ.6 లక్షలు వసూలు చేశారని వర్ల రామయ్య తన ఫిర్యాదులో తెలిపారు. మొత్తంగా రూ.65 కోట్ల వసూళ్లకు బొత్స పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చాక కూడా టీచర్ల బదిలీలు చేశారని వర్ల రామయ్య ఆరోపించారు. బొత్స హయాంలోం జరిగినంత అవినీతి ఎప్పుడూ జరగలేదన్నారు. గత వైసీపీ పాలనలో పని చేసిన మంత్రుల్లో చాలామంది జైలుకి వెళ్తారంటూ ఆయన హెచ్చరించారు. అవినీతికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. వైసీపీ నేతల అవినీతి భాగోతం అంతా బయటకు వస్తుందని తెలిపారు వర్ల రామయ్య.

## పాత వారికే ప్రధానశాఖలు..

న్యూఢిల్లీ/ హైదరాబాద్, కేంద్ర మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించారు. హోం, రక్షణ, ఆర్థిక, విదేశాంగ వంటి కీలక శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆయా శాఖలకు గత ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జై శంకర్‌లనే కొత్త ప్రభుత్వంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ నలుగురు మంత్రులే ప్రధానిగా ఉండే భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. నితిన్ గడ్కరీకి రోడ్డు రవాణా, జాతీయ మున్సిపల్ శాఖను కొనసాగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గతంలో చేసిన ఆరోగ్య శాఖను తిరిగి పొందారు. గత ప్రభుత్వంలో స్మృతి ఇరానీ నిర్వర్తించిన మహిళా, శిశు సంక్షేమ శాఖను అన్నపూర్ణా దేవికి అందించారు. ఈ మేరకు మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలతో కూడిన జాబితాను రాష్ట్రపతి కార్యాలయం సోమవారం విడుదల చేసింది.
ప్రకటనజి

తెలుగు ఎంపీలకు కీలక పదవులు

కేంద్ర క్యాబినెట్‌లో తెలుగు ఫలితాల ఎంపీలకు కీలక పదవులు దక్కాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా నియమితులయ్యారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి దక్కింది. తెలంగాణలో ఈ హోదా దక్కిన మూడో ఎంపీ బండి సంజయ్ కావడం విశేషం. గతంలో కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు సైతం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులుగా పనిచేశారు. శాఖల కేటాయింపు తర్వాత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. దేశాభివృద్ధిలో బొగ్గు పాత్ర కీలకమని, బొగ్గు వెలికితీత, ఎగుమతి, ఉద్యోగుల సంక్షేమం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారులతో చర్చించిన తర్వాత ఒకట్రెండు రోజుల్లో 'మిషన్ 100 డేస్ అజెండా'తో ముందుకెళ్తామన్నారు. దేశమంతా విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్నదని, దీనికి అనుగుణంగా బొగ్గు కొరత లేకుండా విద్యుదుత్పత్తి పెంచడంపై దృష్టి సారిస్తామన్నారు. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రయత్నించారు.

ఏపీ నుంచి ఇద్దరు సహాయ మంత్రులు

తాజా క్యాబినెట్‌లో ఏపీకి చెందిన టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడుకు కేంద్ర పౌర విమానయాన శాఖ బాధ్యతలు అప్పగించారు. పెమ్మసాని చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖల సహాయ మంత్రి, భూపతిరాజు శ్రీనివాస వర్మకు భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి పదవి దక్కింది. మరోవైపు కేంద్ర క్యాబినెట్‌లో చేరిన బీజేపీ మిత్రపక్షాలపై జేడీయూ, జేడీఎస్, హెచ్‌ఏఎం, ఎల్జేపీ(రామ్ విలాస్)ల్లో పలు పార్టీలకు కీలక మంత్రి పదవులు దక్కాయి. జేడీఎస్ నేత కుమారస్వామికి కీలకమైన భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖను కేటాయించారు. ఇక జేడీయూ నేత లలన్ సింగ్‌కు పంచాయతీ రాజ్‌తో సహా పలు ఇతర శాఖలు దక్కాయి.

శాఖల్లో జోడింపులు.. కోతలు

గత ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన వారిలో కొంత మందికి అదనపు శాఖలు కేటాయించారు, మరికొంత మందికి శాఖల్లో కోత విధించారు. అశ్వినీ వైష్ణవ్‌కు రైల్వే శాఖతోపాటు కీలకమైన ప్రసార శాఖ బాధ్యతలను కూడా అప్పగించారు. హర్దీప్ సింగ్ పురీ నిర్వర్తించిన శాఖల్లో గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖను ఆయన నుంచి ఈసారి తీసేసుకున్నారు. కిరణ్ రిజిజును ఎర్త్ సైన్సెస్ నుంచి పార్లమెంటరీ వ్యవహారాలకు మార్చారు. గిరిరాజ్ సింగ్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ నుంచి జౌళి శాఖకు మార్చారు. అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను న్యాయశాఖ మంత్రిగా కొనసాగించారు. నూతన క్యాబినెట్‌లో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ సీఎంలకు కీలక శాఖలు దక్కాయి. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ దక్కింది. హర్యానా మాజీ సీఎం ఖట్టర్‌కు విద్యుత్తు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇచ్చారు.

పీఎం కిసాన్ నిధుల విడుదలపై ప్రధాని మోదీ తొలి సంతకం

భారత ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరుసగా మూడోసారి ప్రధాని అయిన తర్వాత ఆయన పీఎం కిసాన్ 17వ విడత నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేశారు. దీని ద్వారా దేశంలో దాదాపు 9.3 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని నిధుల విడుదల ఫైల్‌పై సంతకం తర్వాత మోదీ ప్రకటించారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని అన్నారు.

# సొంత ఎంపీలు లేని పార్టీ నేతకు మోదీ ప్రతిసారీ మంత్రి పదవి ఎందుకు ఇస్తున్నారు

న్యూఢిల్లీ,"రాహుల్‌జీ... మీరు అధికారంలో ఉన్నప్పుడు నేను మీతో ఉన్నాను. మీరు అధికారం కోల్పోయాక, గాలి ఎటు వీస్తోందో చూశాను... అందుకే నరేంద్రమోదీతో వెళ్లాను"2019 జూన్‌లో పార్లమెంటు సమావేశాల సందర్భంగా సభలో మాట్లాడుతూ రాందాస్ అఠౌలే ఈ ప్రకటన చేసినప్పుడు సభలోని అధికార, ప్రతిపక్షంలోని వారంతా కొద్దిసేపు నవ్వుల్లో మునిగిపోయారు.ఈ హాస్యాన్ని పక్కనపెట్టేస్తే , ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో పై ప్రకటన రాందాస్ అఠౌలేకు సరిగ్గా సరిపోతుంది.ఇటీవలి లోక్‌సభ ఎన్నికల అనంతరం ఏర్పడిన మోదీ ప్రభుత్వంలో మహారాష్ట్రకు చెందిన ఈ దళిత నేతకు సహాయమంత్రి పదవి లభించింది.మోదీ కేబినెట్‌లో ఆయన వరుసగా మూడోసారి కూడా చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా ఉన్న అఠౌలే లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసి గెలవకపోయినా మంత్రిపదవి దక్కింది.మరోవైపు మహారాష్ట్రలోని అజిత్ పవార్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)కి ఓ రాజ్యసభ ఎంపీ, ఒక లోక్‌సభ ఎంపీ ఉన్నారు.అలాగే మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. కానీ అజిత్ పవార్ పార్టీ నుంచి మోదీ కేబినెట్‌లో ఎవరికీ చోటు దక్కలేదు.మరి ఎంపీల బలం, ఎమ్మెల్యేల బలం లేని రాందాస్ అఠౌలేకు బీజేపీ మంత్రి పదవి ఎందుకు ఇచ్చింది. దీనివల్ల బీజేపీ పొందే ప్రయోజనం ఏమిటి?

అఠౌలేను అంబేడ్కరిస్ట్ ముఖచిత్రంగా భావించడం వల్లే మంత్రి పదవి ఇచ్చారా?

రాందాస్ అఠౌలేను బీబీసీ మరాఠి ఇంటర్వ్యూ చేసింది.మీ పార్టీ నుంచి ఒక్క ఎంపీ గెలవకపోయినా మీకు మంత్రి పదవి ఎలా వచ్చిందని ప్రశ్నిస్తే"నన్ను మంత్రి మండలిలోకి తీసుకోవడం వల్ల దేశానికి ఓ సందేశం ఇచ్చినట్లవుతుంది. ఉత్తర భారతదేశంలో మా పార్టీ శాఖలు ఉన్నాయి. నాగాలాండ్‌లో మా పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. నాకు మంత్రి పదవి ఇవ్వడమనేది కేవలం లాంఛనప్రాయం కాదు" అని ఆయన చెప్పారు.

బీజేపీకి కలిగే ప్రయోజనం ఏమిటి

ఎన్నికలలో బీజేపీకి రాందాస్ అఠౌలే వల్ల కలిగే ప్రయోజనం గురించి నిపుణులు ఏమంటున్నారో చూద్దాం.ప్రస్తుతానికైతే ఆయన వల్ల ఎన్నికల ప్రయోజనం లభించినట్టుగా సమాచారం లభించడం లేదు.ముంబయిలోని కొన్ని వార్డులలో మాత్రమే ఆయన ప్రభావం కనిపించింది. అంతకుమించి ఆయన ప్రభావం పెద్దగా కనిపించలేదు.అయితే బీజేపీకి ఏ సమయంలోనైనా ఓ దళిత ముఖచిత్రంగా రాందాస్ అఠౌలే చాలా కీలకమని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్ర ఆచార్యుడు హరీష్ వాంఖడే చెప్పారు." 2014 నుంచి బీజేపీ జాతీయస్థాయిలో తన ఇమేజ్‌ను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. గతంలో బీజేపీ అగ్రవర్ణ పార్టీగా ముద్రపడింది. ఆ ముద్రను చెరిపేందుకు బీజేపీ నాయకత్వం ప్రయత్నించింది" అని తెలిపారు.'సామాజిక న్యాయం, ఓబీసీలు, దళితుల ఓటర్లను ఎలా పొందాలనే విషయంపై వ్యూహం రూపొందించారు. ఇందులో భాగంగా ఆయన్ను బీజేపీ అంబేడ్కరిస్ట ముఖచిత్రంగా ఉపయోగించుకుంటోంది'' అని హరీష్ వాంఖడే విశ్లేషించారు.రాందాస్ అఠౌలే ఓట్ల రూపంలో బీజేపీకి ప్రయోజనం చేకూర్చలేదనేది స్పష్టం.

రాబోయే అసెంబ్లీ ఎన్నికలే కారణమా?

రాందాస్ అఠౌలేకు మంత్రి మండలిలో చోటు ఇవ్వడంలోని బీజేపీ ఆంతర్యమేమిటి... దీని వెనుక మరో ముఖ్యమైన కారణముందంటారు సీనియర్ జర్నలిస్ట్ మధు కాంబ్లే."తాజా (2024) ఎన్నికలలో బీజేపీ మహారాష్ట్రలో భారీగా దెబ్బతింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అలాంటి సమయంలో రాందాస్ అఠౌలే లాంటి అంబేడ్కరిస్టు ప్రతినిధిని వదులుకుంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీన్ని తట్టుకోవడానికి మోదీ మంత్రి మండలిలో అథవాలేకు చోటు కల్పించారు" అని కాంబ్లే చెప్పారు.దీనికితోడు అథవాలే రాజకీయ మెతక వైఖరి కూడా మరో కారణమని తెలిపారు.అథవాలేను నీలిరంగు జెండా ప్రతినిధిగా ఎన్నికల ప్రచారంలోనూ, రాజకీయా సమావేశాలలోనూ ఉపయోగించుకునే అవకాశం ఉంది అని తెలిపారు.సోషల్ ఇంజినీరింగ్ ద్వారా దళితులలో బీజేపీ తన స్థానాన్ని విస్తరించుకుంది.ఉత్తరప్రదేశ్‌లో దళితల ఓటర్లను పొందడంలో బీజేపీ విజయం సాధించింది.అంతేకాదు, హిందూ దళితల సమాజాన్ని హిందూ దళితులుగా, నయా బుద్ధిస్టులుగా విభజించడం ద్వారా సేన, బీజేపీ తమ స్థానాన్ని విస్తరించుకున్నాయి.బీజేపీ తరచూ రాజ్యాంగాన్ని మార్చేస్తుందనే ఆరోపణలు,. దళితులను బీజేపీ అణిచివేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్న సమయంలో రాందాస్ అఠౌలే బీజేపీని సమర్థించారు.ఓ దళిత రాజకీయ నేతగా ఆయన బీజేపీ పక్షం వహించడమనేది రాజకీయంగా ఓ బలమైన సందేశమే.ప్రతిపక్షాలను అథవాలే విమర్శిస్తూ నరేంద్ర మోదీ రాజ్యాంగ పరిరక్షకునిగా చెప్పారు. అలాగే



రాందాస్ అఠౌలే తాను సామాజిక న్యాయం, రిజర్వేషన్లకు ప్రతినిధినని మీడియా ముందు చెప్పారు.

దళిత పాంథర్స్‌తో మొదలు

అంబేడ్కర్ భావజాలం ఉన్న కుటుంబంలో 1959 డిసెంబర్ 25న సంగ్లీ జిల్లాలో అగల్‌గావ్‌లో జన్మించారు రాందాస్ అఠౌలే. ముంబాయిలో చదువు పూర్తి చేశారు.దళిత పాంథర్ ద్వారా ఆయన సామాజిక సేవలోకి అడుగుపెట్టారు.అమెరికాలోని బ్లాక్ పాంథర్స్ తరహాలో రాజా ధాలే 70లలో దళిత్ పాంథర్స్‌ను మహారాష్ట్రలో ప్రారంభించారు.దళితులకు సామాజికంగా, సాంస్కృతికంగా జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఈ ఉద్యమాన్ని మొదలుపెట్టారు.
రాజా ధాలే తరువాత నమ్‌దేవ్ దశాల్, రాందాస్ అఠౌలే దళిత్ పాంథర్స్‌కు నాయకత్వం వహించారు.ఔరంగాబాద్‌లోని మరట్వాడా యూనివర్సిటీ పేరు మార్పు విషయంలో రాందాస్ అఠౌలే కీలక పాత్ర పోషించారు.దళిత్ పాంథర్స్‌ను వీడి 90ల ప్రారంభంలో రాజకీయాలలోకి ప్రవేశించారు.బాబా సాహెబ్ అంబేడ్కర్ నెలకొల్పిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలోని అనేక గ్రూపులు పతనమడం మొదలైంది. దీంతో రాందాస్ అఠౌలే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అఠౌలే గ్రూపు)ను స్థాపించారు.తరువాత ఆయన శాసనమండలికి ఎన్నికయ్యారు. శరద్ పవార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ, రవాణా,ఉపాధి హామీ మంత్రిగా పనిచేశారు.శరద్ పవార్ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఆయన సేన, బీజేపీ కూటమి నుంచి గట్టి సవాల్‌ను ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో పవార్ రాందాస్ అఠౌలేను ప్రోత్సహించారు.అసలు అఠౌలేను శరద్ పవారే రాజకీయాలలోకి తెచ్చారని చెబుతారు.

రాందాస్ అఠౌలే మద్దతు దారులు

రాందాస్ అఠౌలే పార్లమెంటరీ రాజకీయాలు 12వ లోక్‌సభ నుంచి మొదలయ్యాయి. 1998లో ఆయన దాదర్ (ప్రస్తుతం ఈ నియోజకవర్గం ముంబాయి నార్త్ సెంట్రల్‌గా మారింది) లోక్‌సభ నుంచి గెలిచారు.ఆ సమయంలో సేన, బీజేపీ కుల, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో ఉండాలని ఆయన నిర్ణయించుకున్నారు.కానీ 2009లో ఆయన షిర్డీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఓటమిపాలయ్యారు.అప్పటి నుంచి ఆయనకు అనేక సంవత్సరాలు శరద్ పవార్ మద్దతుకు దూరమయ్యారు.దీని తరువాత బీజేపీకి అనుకూలంగా గాలివీచడం మొదలైంది.తరువాత మోదీ ప్రభుత్వం రెండోసారి కేబినెట్ విస్తరణలో రాందాస్ అఠౌలేకు సహాయ మంత్రి పదవి లభించింది.తాను అధికారంలోకి ఉంటే దళితులకు ప్రయోజనం కలుగుతుందని ఆ సమయంలో ఆయన భావించారు.
అఠౌలేకు మహారాష్ట్రలోని ప్రతి గ్రామంలో కచ్చితంగా ఓ గ్రూపు ఉండేది. 90లలో శివసేన తీవ్రమైన హిందూత్వ విధానం తీసుకున్నప్పుడు దేశంలో మండల్ రాజకీయాలు భగ్గమన్నాయి. ఆ సమయంలో అఠౌలే అంబేద్కరిస్టు ఓటర్లపై తీవ్రమైన ప్రభావం కలిగి ఉన్నాడు.కానీ ప్రస్తుతం రోజురోజుకు అంబేడ్కరిస్ట్ ఓటర్లపై అఠౌలే ప్రభావం తగ్గిపోతోంది."ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలను పరిశీలిస్తే మహారాష్ట్రలో హింసాత్మక రాజకీయాలతో బీజేపీ దెబ్బతింది. దీంతో శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రే సానుభూతి పొందారు. మరోపక్క బీజేపీ 400 సీట్లు గెలచుకుంటే రాజ్యాంగాన్ని మార్చివేస్తుందేమోనని భయపడి అంబేద్కరిస్టుల ఓటర్లు భయపడ్డారు. ఈ కారణాలన్నింటివల్ల అంబేద్కరిస్టుల ఓటర్లు ఈసారి ఎప్పటిలా ఓటు వేయలేదు" అని మధు కాంబ్లే చెప్పారు.ప్రజలు ఈసారి ఎన్నికలను తమ చేతుల్లోకి తీసుకున్నారు. అంబేద్కరిస్టు నాయకులు చెప్పినట్టు వారు ఓటు వేయలేదు అని కాంబ్లే వివరించారు."కానీ అంతిమంగా బీజేపీకి ఓ దళిత ముఖచిత్రం కావాలి. రాందాస్ అఠౌలే అధికారానికి దగ్గరగా ఉండాలని కోరుకుంటున్నారు. అటువంటి పరిస్థితులలో ఆయన్ను రాజకీయాల్లోకి తెచ్చిన అంబేద్కరిస్ట్ ఆలోచనల సంగతి ఏమిటి? అని సమాధానం లేని ప్రశ్నను వేశారు ప్రొఫెసర్ హరీష్ వాంఖడే.

# అంగట్లో వైద్య విద్య!



నాడు సేవగా భావించిన వైద్యం నేడు వ్యాపారంగా మారింది. ఫలితంగా వైద్య విద్యలో నాణ్యత కొరవడింది. వ్యాపారమే పరమావధిగా భావించే ప్రైవేటు కళాశాలలు, యూనివర్సిటీలు పుట్టగొడుగుల్లా పుట్టుకురావడంతో వైద్య విద్య పెద్దల విద్యగా మారిపోయింది. దీనికి తోడు జాతీయ స్థాయిలో ఎన్టీఏ నిర్వహించే ప్రవేశ పరీక్ష నీట్ కారణంగా వైద్య విద్య పేదలకు అందని ద్రాక్షే అయింది.ఎంబీబీఎస్, బీడీఎస్‌తో పాటు ఇతర వైద్య విద్య కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో రోజురోజుకు నమ్మకం సన్నగిల్లుతున్నది. ఎన్టీఏ తీరుపై, విశ్వసనీయతపై అనుమానాలు తలెత్తుతున్నాయి. నీట్‌లో ఏటా ఇద్దరు లేదా ముగ్గురు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తుండగా.. ఈ సారి ఏకంగా 67 మంది టాపర్లుగా నిలవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. కొన్ని రాష్ట్రాల్లో పేలవ నిర్వహణ, ప్రభుత్వాల నిర్లక్ష్యం, పేపర్ లీకేజీలు ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నాయి.మే 5న జరిగిన నీట్ పెద్ద స్కాం అంటూ ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. అయితే సరిగ్గా పరీక్షకు రెండు రోజుల ముందు 'నీట్ చీటింగ్ స్కాం' బయటకు వచ్చింది. గుజరాత్‌కు చెందిన కొంతమంది విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించేలా చేస్తామని హామీ ఇచ్చిన ఓ విదేశీ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థ ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షల చొప్పున వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. బీహార్‌లో ఒక్కొక్కరి నుంచి రూ.20-30 లక్షల చొప్పున వసూలు చేశారనే ఆరోపణలపై పరీక్షకు ముందు రోజు కొందరిని అరెస్టు చేయడం కలకలం రేపింది. మరోవైపు పరీక్ష రోజు ప్రశ్నాపత్రం లీక్ అయినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. రాజస్థాన్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో హిందీ మీడియం విద్యార్థులకు పొరపాటున ఆంగ్ల మీడియం ప్రశ్నాపత్రం ఇచ్చారని, పొరపాటును గుర్తించేలోపే 100 మందికి పైగా ప్రశ్నాపత్రాలతో సహా బయటకు వెళ్లిపోయారని, సాయంత్రం 4 గంటల తర్వాతే సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రం షేర్ అయిందని ఎన్టీఏ అధికారులు దీనిపై వివరణ ఇచ్చారు. అప్పటికే దేశంలోని అన్ని కేంద్రాల్లో పరీక్ష ప్రారంభమైందని, అందువల్ల పేపర్ లీక్ కాలేదని వారు స్పష్టత ఇచ్చారు. కాగా, తెలంగాణలోని కుమ్రం భీం జిల్లాలోనూ ప్రశ్నాపత్రం తారుమారైంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఇచ్చిన ప్రశ్నాపత్రం కాకుండా ఇక్కడ వేరే పేపర్ ఇచ్చారు. ఎన్నో అవకతవకలు జరిగాయి కాబట్టి ఫలితాలను వాయిదా వేయాలి.నీట్‌పై ఆరోపణలు రావడం ఇదేమీ తొలిసారి కాదు. 2021లో పేపర్ లీక్ ఆరోపణలపై రాజస్థాన్‌లో 16 మంది అరెస్ట్ అయ్యారు. మహారాష్ట్రలో ఓ కేంద్రంలో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాసినట్టు సీబీఐ తేల్చింది. ఇలా అక్రమాలకు పాల్పడి సీట్లు పొందుతున్నవారంతా ధనవంతుల పిల్లలే. వారంతా అడ్డదారుల్లో ర్యాంకులు తెచ్చుకొని ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పొందుతున్నారు. దీంతో పేద విద్యార్థులు అప్పోసప్పో చేసి లక్షల రూపాయలు కుమ్మరించి ప్రైవేట్ కళాశాలల్లో చదవాల్సిన దుస్థితి దాపురించింది. నీట్ నిర్వహణలో మంత్రుల జోక్యం కారణంగా ఎన్టీఏ స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారుతున్నది. అక్రమాలకు అడ్డాగా మారిన ఎన్టీఏను రద్దు చేయాల్సిన అవసరం ఉన్నది. సమానత్వం, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ ఎంతో మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న ఈ పరీక్షను నిలిపివేయడమే శ్రేయస్కరం.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 2లక్షల ఇన్సూరెన్స్

సిద్దిపేట,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కడుపులో పెట్టుకొని చూస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కాస కల్యాణ్ బీఆర్ఎస్‌లో కీలక కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తూ ఇటీవలేరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కల్యాణ్‌కు బీఆర్ఎస్ పార్టీలో పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపది వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. గ్రామాల్లోని ప్రజలు అధైర్య పడకుండా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల తస్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాస కిష్టయ్య, కాస నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్,ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ ప్రభుత్వం కొత్త రికార్డు సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గతాన్ని మించి ధనా÷-యం కొనుగోళ్లు జరిగాయని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావుకు పనీపాట లేలని.. అందుకే ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీలో ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి ఎందుకు ఇలా అయిందోనని హరీష్ తన మామని నిలదీయాలన్నారు. గాయిగాయి చేయడం హరీష్ మానుకోవాలని హితవు పలికార్గు÷ళిడు(సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో లబ్ది కోసమే హరీష్ రాజీనామా డ్రామా చేశారని విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్‌కి లేదని చెప్పారు. పనికిమాలిన విషయాలు మానేసి లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన అంశంపై కేటీఆర్, హరీష్ చర్చించుకోవాలన్నారు. పదవి ఉండాలి, ప్రజల్లో సానుభూతి ఉండాలనే హరీష్ ఆరాటపపడుతున్నారని అన్నారు.తమ ప్రభుత్వంలో 69 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని స్పష్టం చేశారు. తన మామ సీఎంగా ఉన్నప్పుడు రైతుబంధు ఎప్పుడు ఇచ్చారో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కొండలు, గుట్టలకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు 15వ తేదీన మాజీ ఎమ్మెల్యే కావడానికి హరీష్ మానసికంగా సిద్ధంగా ఉండాలని ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు.

## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

హైదరాబాద్,కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్టును ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్టుపై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు.విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని.. విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు కట్టిన ఏజెన్సీలను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని అన్నారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి కాదని.. ఇంకా సమయం పడుతుందని చెప్పారు. విచారణ వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక, రెగ్యులర్, ఆర్థిక, అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని.. వాటి పరిశీలన జరుగుతుందని చంద్ర ఘోష్ పేర్కొన్నారు.

## ఎన్‌డిఎలో మిత్రపక్షాలకు ప్రాధాన్యం తక్కువే

ముంబయి, ఎన్‌డిఎలో మిత్ర పక్షాలకు సమాన ప్రాధాన్యత ఉండదని ఎన్‌సిపి (శరద్‌పవార్) ఎంపి సుప్రియా సూలే వ్యాఖ్యానించారు. మోడీ నూతన కేబినెట్‌లో అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి చోటు దక్కకపోవడంపై ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అజిత్‌పవార్‌కు కేబినెట్ హోదా దక్కకపోవడంలో పెద్ద ఆశ్చర్యమేమీ లేదని, గత పదేళ్లుగా తన మిత్రపక్షాల పట్ల బిజెపి వ్యవహరిస్తున్న తీరును తాను గమనించానని అన్నారు. ఎన్‌డిఎ కూటమిలో వారికి సమాన ప్రాతినిథ్యం ఉండదని విమర్శించారు. తన తండ్రి శరద్ పవార్ స్థాపించిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం పూణెలో ఆమె మీడియాతో మాట్లాడారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఎన్‌సిపి మిత్రపక్షంగా పనిచేసింది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం శరద్ పవార్ పట్ల విశ్వాసం, ప్రేమ కనబరిచింది. ఆ సమయంలో పార్టీకి ఎనిమిది లేదా తొమ్మిది మంది ఎంపిలు మాత్రమే ఉన్నప్పటికీ ఆయనకు రెండున్నర మంత్రిత్వ శాఖలను కేటాయించారు' అని అన్నారు. కాంగ్రెస్ ఎంపిల సంఖ్యను పట్టించుకోలేదని, మిత్రపక్షాలకు తగిన గౌరవం కల్పించిందని అన్నారు. మహారాష్ట్రలోని గత మహావికాస్ అఘాడీ ప్రభుత్వంలోనూ అందరూ ఒకరినొకరు గౌరవంగా చూసుకున్నారని అన్నారు. తాము ఏ ఫార్ములాకు కట్టుబడలేదని అన్నారు. కానీ ఎన్‌డిఎ కూటమిలో బిజెపి మిత్ర పక్షాలకు సమాన హోదా కల్పించదని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ మొదటి కేబినెట్ సమావేశంపై స్పందిస్తూ.. మోడీ ప్రభుత్వం రైతులకు పూర్తి రుణ మాఫీ మంజూరు చేయాలని సూచించారు. రైతులపై ఒత్తిడి లేకుండా రుణమాఫీ ప్రకటించాలని, పాలు, ఉల్లి ధరలపై తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

## జగన్ తీరు వల్లే ఓడిపోయా

విజయవాడ,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వల్లే తాను ఓడిపోయినట్లు వైసీపీ మాజీ ఎమ్మెల్యే రక్షణ నిధి సంచలన కామెంట్స్ చేశారు. తిరువూరు నియోజకవర్గంలో కూటమి గెలుపునకు మద్దతుగా తాను ప్రచారం చేసినట్లు చెప్పుకొచ్చారు. కాలమే తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారు. ప్రతిపక్ష నేతగా, అధికార పార్టీ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు ఉన్నానని.. జగన్ వల్లే తాను ఓడిపోయానన్నారు.

# లోక్‌సభలో కూర్చోనున్న భార్య భర్తల జోడీ..



న్యూఢిల్లీ,ఆంధ్రాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాలలో లోక్ సభకు సంబంధించిన ఎన్నికలు కూడా జరగాయి. సాధారణంగా ఎన్నికలలో ఒకే కుటుంబం నుంచి గెలిచే అభ్యర్థులు చాలా అరుకుగా ఉంటారు. అలాంటిది ఒకే ఎన్నికలలో వేరువేరు స్థానాలు నుంచి గెలిచి లోక్ సభ లో అడుగుపెట్టే దంపతుల సంఖ్య చాలా తక్కువ. అయితే ఇలాంటి అరుదైన సంఘటన ఈసారి జరిగిన లోక్ సభ ఎన్నికల్లో చోటు చేసుకుంది. ఇంతకీ ఒకేసారి లోక్ సభ లోకి ఎంట్రీ ఇస్తున్న ఆ దంపతులు ఎవరో తెలుసుకుందామా..ఈసారి యూపీ18వ లోక్ సభ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ తో పాటు ఆయన భార్య డింపుల్ యాదవ్ కూడా విజయ ఢంకా మోగించారు.ఈ నేపథ్యంలో ఒకేసారి లోక్ సభ లో అడుగుపెట్టనున్న ఈ జంట ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ సమాజ్వాదీ పార్టీ అధినేతగా, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం గా అందరికీ సుపరిచితుడే. అతని భార్య డింపుల్ యాదవ్ లోక్ సభ స్థానానికి ఎన్నిక కావడం ఇదే తొలి సారి. 2024 లోక్ సభ ఎన్నికల్లో అందుకే ఏమైనా విజయం తన ఖాతా లో వేసుకున్న డింపుల్ ఇప్పుడు భర్తతో కలిసి లోక్ సభ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు.అఖిలేష్ కన్నౌజ్ నుంచి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. అతని భార్య డింపుల్ యాదవ్‌మెయిన్పురి స్థానం నుంచి ఎంపీగా బరిలోకి దిగారు. తొలత ఆమె విజయం పై సందేహాలు ఉన్నప్పటికీ.. అంచనాలను తలకిందులు చేస్తూ భారీ మెజారిటీతో గెలుపు సొంతం చేసుకున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయ ఢంకా మోగించారు.అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచిన ఎస్పీ ఎంపీ గా డింపుల్ యాదవ్ మొదటి స్థానంలో నిలవగా, ఆమె భర్త రెండవ స్థానంలో ఉన్నారు. లోక్‌సభ చరిత్రలో ఇలా భార్యాభర్తలు కలిసి కూర్చోవడం ఇదే తొలిసారి . లోక్‌సభ కార్యకలాపాల సమయంలో వీరిద్దరూ సభకు కాబోతున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి వీరిపైనే ఉంటుంది. 2019 లోక్ సభ ఎన్నికల్లో కూడా ఇద్దరూ కలిసి పోటీ చేశారు. అప్పుడు అఖిలేష్ యాదవ్ అజ్గంఘర్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. కన్నౌజ్ నుంచి పోటీ చేసిన డింపుల్ యాదవ్ ఓటమి పాలయ్యారు.ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి సీటు ఖాళీ అయింది. దీంతో అక్కడి నుంచి జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసిన డింపుల్ యాదవ్ అనుప్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఈసారి కేవలం అఖిలేష్ యాదవ్ తన భార్యతో మాత్రమే లోక్ సభ కు హాజరు కావడం లేదు. అతనితోపాటు ఈసారి అతని ముగ్గురు సోదరులు కూడా ఎంపీలుగా సభకి రాబోతున్నారు.కన్నౌజ్ నుంచి అఖిలేష్ యాదవ్, మెయిన్పురి నుంచి డింపుల్ యాదవ్ తో పాటు అజంగఢ్ నుంచి ధర్మేంద్ర యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, బదౌన్ నుంచి ఆదిత్య యాదవ్‌లు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఈ విధంగా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురుఎంపీలుగా ఒకేసారి లోక్ సభ లోకి అడుగుపెట్టడం మరొక సరికొత్త రికార్డు కి నాంది పలుకుతోంది.

# వామ్మో జూన్..మళ్లీ ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత



నిజామాబాద్,జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు, వ్యవసాయపనులు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకుంటున్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లూనుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనుల కు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# జేపీ నడ్డా మోదీ క్యాబినెట్‌లో.. మరి బీజేపీ కొత్త అధ్యక్షుడెవరు?



న్యూఢిల్లీ : మోదీ 3.0 క్యాబినెట్‌లోకి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను తీసుకున్న నేపథ్యంలో బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరు అవుతారన్న చర్చ నడుస్తున్నది. జూన్ 10న తన మంత్రులకు పోర్టుఫోలియోలు కేటాయించిన మోదీ.. జేపీ నడ్డాకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖతోపాటు.. రసాయనాలు, ఎరువుల శాఖను అప్పగించారు. ప్రభుత్వంలో నడ్డా భాగస్వామి అయిన నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిని బీజేపీ ఎన్నుకోవాల్సి ఉన్నది. బీజేపీ సీనియర్ నేతలు సీఆర్ పాటిల్, మనోహర్‌లాల్ ఖట్టర్, శివరాజ్‌సింగ్ చౌహాన్, భూపేందర్ యాదవ్ కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వ్యూహాత్మకంగానే వారిని ప్రభుత్వంలోకి తీసుకున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురి పేర్లు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి.

### వినోద్ తావ్డే

మహారాష్ట్రకు చెందిన బీజేపీ సీనియర్ నేత వినోద్ తావ్డే. ఆయన ప్రస్తుతం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ క్యాబినెట్‌లో ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. ఓబీసీ వర్గానికి చెందిన తావ్డే.. బీహార్‌లో పార్టీ ఇన్‌చార్జిగా ఉండి.. అక్కడ పార్టీకి ఘన విజయాలు సాధించారు. తావ్డేను బీజేపీ జాతీయ అధ్యక్షుడిని చేస్తే బీజేపీకి ఉన్న ఓబీసీ వ్యతిరేక ముద్ర చెరిగిపోయే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మరోవైపు ఈ ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. తావ్డేను అధ్యక్షుడిని చేస్తే రాష్ట్రంలో ఓబీసీ ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. తావ్డేకు ఉన్న మరాఠా కమ్యూనిటీ నేపథ్యం కూడా కష్టకాలంలో పార్టీకి ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

### సునీల్ బన్సల్

సునీల్ బన్సల్ ప్రస్తుతం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన హోం మంత్రి అమిత్‌షాకు అత్యంత సన్నిహితుడనే పేరుంది. బన్సల్ గతంలో ఆరెస్సెస్ ప్రచారక్‌గా పనిచేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో యూపీ ఇన్‌చార్జిగా అమిత్‌షా వ్యవహరిస్తే.. సహ ఇన్‌చార్జ్‌గా బన్సల్ ఉన్నారు. ఆ ఎన్నికల్లో యూపీలో బీజేపీ గణనీయమైన విజయాలు సొంతం చేసుకున్నది. 2017 అసెంబ్లీ ఎన్నికలకు, 2019 లోక్‌సభ ఎన్నికలకు కూడా బన్సల్ యూపీ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఈ లోక్‌సభ ఎన్నికలకు ఆయన ఒడిశా, తమిళనాడు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. తెలంగాణలో సీట్లు పెంచుకున్న సంగతి తెలిసిందే.

### బీఎల్ సంతోష్

బీఎల్ సంతోష్ కూడా బీజేపీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)గా ఉన్నారు. ఆరెస్సెస్‌కు ఆయన పెద్ద ప్రచారకుడు కూడా. అయితే.. ఆయనకు బీజేపీ పగ్గాలు అప్పగించేందుకు గట్టి వ్యతిరేకతే రావచ్చని చెబుతున్నారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించలేక పోయారని బీజేపీలోనే విమర్శలు ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పతో ఆయనకు ఉన్న విభేదాలు కూడా ఆయన అవకాశాలను దెబ్బతీయొచ్చని చెబుతున్నారు.

### ఓమ్ మాథుర్

అధ్యక్ష రేసులో బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజస్థాన్ నేత ఓం ప్రకాశ్ మాథుర్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన మోదీకి పార్టీలో కుడిభుజంగా చెబుతారు. చండీగఢ్ అసెంబ్లీ ఎన్నిలకు ఇన్‌చార్జిగా ఆయన పార్టీని అధికారంలోకి తెచ్చారు. 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బన్సల్‌తోపాటు మాథుర్ కృషి కూడా ఉన్నదని చెబుతారు.

### కే లక్ష్మణ్

తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ పేరు కూడా వినిపిస్తున్నది. ప్రస్తుతం ఆయన బీజేపీ ఓబీసీ విభాగం బాధ్యతలు చూస్తున్నారు. ఓబీసీ అయిన లక్ష్మణ్‌ను బీజేపీ అధ్యక్షుడిని చేస్తే దక్షిణాది రాష్ట్రాల్లో ఆ వర్గంలో పార్టీని విస్తరించేందుకు అవకాశం కలుగుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అయితే.. లక్ష్మణ్‌కు తెలంగాణ వెలుపల పెద్దగా పట్టు లేకపోవడం ఆయన మైనస్ పాయింట్ అని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### అనురాగ్ ఠాకూర్

బీజేపీ అధ్యక్ష రేసులో హామీపూర్ ఎంపీ అనురాగ్ ఠాకూర్ పేరు కూడా చక్కర్లు కొడుతున్నది. ఐదు సార్లు ఎంపీగా ఎన్నికైన ఠాకూర్.. ఈసారి మోదీ క్యాబినెట్‌లో చోటు దక్కించుకోలేక పోయారు. గత ప్రభుత్వంలో కేంద్ర క్రీడాశాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. హిమాచల్ మాజీ ముఖ్యమంత్రి ప్రేమ్ కుమార్ ధుమాల్ కుమారుడు అనురాగ్. వారసత్వ రాజకీయాలపై కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలను బీజేపీ తీవ్రంగా విమర్శిస్తున్న నేపథ్యంలో వారసుడికి బీజేపీలో అవకాశం ఇస్తారా? అనే చర్చ జరుగుతున్నది. ఎన్నికలకు ముందు ఒక వార్తాసంస్థతో మాట్లాడిన ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి అజయ్ సెహ్రావట్.. 'మా పార్టీ జాతీయ అధ్యక్షులు గడ్కరీ, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్.. అందరూ ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్నవారు కాదు. మొత్తం పార్టీ ఒక వ్యక్తి చేతిలో పెట్టడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుంది. తేజస్వియాదవ్, అఖిలేశ్ యాదవ్, గాంధీలను చూడండి.. వారంతా యావత్ పార్టీలను చేతుల్లోకి తీసుకున్నారు' అని చెప్పడం ప్రస్తావనార్హం. ఈ పరిస్థితిలో అనురాగ్ ఠాకూర్‌ను రాజకీయ వారసత్వం అంశాన్ని పక్కనపెట్టి అధ్యక్ష పదవి ఇస్తారా? అనే సందేహాలు ఉన్నాయి.

# గ్రంధాలయాలను ఆధునీకరించాలి



హైదరాబాద్,రానురాను గ్రంధాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తాకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విదంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు.

# కంచుకోటలోనూ బిఆర్ఎస్ ఢమాల్




కరీంనగర్, ఉత్తర తెలంగా ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను చూస్తే..ఇక బిఆర్ఎస్‌కు నూకలు చెల్లాయనే చెప్పాలి. మరో ఐదేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. లంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలో బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా లిడ్ ఇవ్వలేక పోయింది?.బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా లీడ్ ఇవ్వలేక పోయింది. ఇక్కడ మాత్రం రెండవస్థానంలో నిలిచింది..మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలో కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. అయితే దీనితో ఒరిగేదేమీ ఉండబోదు.

# నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు



న్యూఢిల్లీ, వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవితత్ర దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ పక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ -2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ,కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వేళ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com